# GOVERNMENT DEGREE COLLEGE, GAJWEL

SIDDIPET DT. TELANGANA STATE

DEPARTMENT OF TELUGU

STUDENT STUDY PROJECT -2021-22 ON

## A VISIT TO VENUGOPALA SWAMY TEMPLE-WARGAL


STUDENTS

1. SAIRAM REDDY
2. L. GANESH
3. N.NIKHIL
4. N.SHIVA KUMAR
5. T.SANDEEP KUMAR
6. K.BABU LALU
7. E. PRADEEP

SUPERVISERS

DR .VELDANDI SRIDHAR

M. RAJASHEKAR

DEPARTMENT OF TELUGU

GOVERNMENT DEGREE COLLEGE, GAJWEL

SIDDIPET DT. TELANGANA STATE

# సంతాన కళ్యాణ వేణుగోపాల స్వామిఆలయం

సంతాన కళ్యాణ వేణుగోపాలస్వామి ఆలయం సిద్దిపేట జిల్లా వర్గల్ గ్రామంలో దాదాపు 800సంవత్సరాల క్రితం కొమ్మరెడ్డి దేశముఖీలు పాలించిన వర్గల్ గ్రామంలో రుక్మిణి సత్యభామ సమేత సుందరమైన శ్రీవేణుగోపాలస్వామి ఒకే పీఠంపై ప్రతిష్టంచబడడం ఈ ప్రాంతవాసులు చేసుకున్న గొప్ప అదృష్టం. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు సర్వశక్తి సంపన్నుడు. సర్వగుణ పరిపూర్ణుడు వివిధ అవతారములలో మనల్ని రక్షిస్తుంటాడు.




శ్రీమన్నారాయణుడు సకల చేతనోద్ధరణకై తానే స్వయముగా త్రేతాయుగంలో శ్రీరామ చంద్రునిగా, ద్వాపర యుగంలో శ్రీ కృష్ణ పరమాత్మునిగా ఈ కలియుగంలో అర్చా స్వరూపునిగా వేంచేసియుండి అందరినీ అనుగ్రహిస్తుంటాడు. అలా స్వామి స్వయంగా సమస్త మానవాళిని రక్షించడానికి ఎత్తిన అవతారమే సంతాన కళ్యాణ వేణుగోపాల స్వామి. మనల్ని రక్షించడానికి సాక్షత్తు ఆ వైకుంఠవాసుడే శ్రీ వేణుగోపాల స్వామి మన మధ్య, విగ్రహరూపంలో మన ఆలయంలో

దర్శనమిస్తున్నాడు. ఆ విధంగా భగవానుడు స్వయంగా అవతరించిన పవిత్ర ప్రదేశం గుజరాత్ రాష్ట్రంలో ద్వారకా పట్టణం. ఆ తరువాత అంత గొప్ప అదృష్టం తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లాలోని వర్గల్ గ్రామానికి దక్కింది.



ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం జగన్మోహనచార్యులు, వేధాంతం మురళీధరా చార్యులు ఆధ్వర్యంలో అత్యంత శోభాయమానముగా బ్రహ్మోత్సవాలు నిర్వహించబడును. ఈ ఆలయంలో కోరికలు నెరవేరిన తర్వాతనే భక్తులు ప్రదక్షణ చేసి మొక్కులు చెల్లించుకుంటారని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ ఆలయ సమీపంలో ఒక కోనేరు కలదు. అందులో భక్తులు స్నానమాచరించి దేవుడి దర్శనం చేసుకుంటారు. ఈ ఆలయ సమీపంలో ఒక గోశాల కూడా వుంది. శౌర్య ప్రతాపాలకు ప్రతీకగా నిలిచే గడ్డపైన రుక్మిణీ సత్యభామ సమేతంగా సంతాన వేణుగోపాల స్వామిగా కొలువయినాడు. ఇక్కడ ఆయా సందర్భాలలో ఉత్సవాలు జరుగుతుంటాయి. వైశాఖ మాసంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ఉదయం 5 గం.ల నుండి 6 గం. వరకు ఆరాధన, భగవద్గీత పారాయణం, ఉదయం 6.30 గంల నుండి శ్రీవిష్ణు సహస్రనామ

పారాయణం, అదేవిధంగా 8 గంలకు బాలభోగవితరణ అనంతరం ప్రధాన యాగ శాల యందు హవన కార్యక్రమాలు జరుగును.




గత 30 సంంరాలుగా శ్రీవర్గల్ వేణుగోపాలస్వామి కరుణాకటాక్షలతో, గ్రామస్తుల సహాయంతో శ్రీవారి బ్రహ్మోత్స వాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా 11 రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, మూల మంత్ర హోమము, బలిహర్ణం, నిత్య సుదర్శన హోమం, హారితి, మంత్ర పుష్పం తీర్థ ప్రసాద గోష్టి, తదితర కార్యక్రమాలు జరుగును. అదే విధంగా శ్రీవేణుగోపాలస్వామి విమాన రథోత్సవం రోజున వివిధ కళాకారులచే, ఆటపాటలతో అంగరంగ వైభవంగా గ్రామములోని పురవీధుల గుండా తిరుగుతూ స్వామి వారి రథోత్సవ కార్యక్రమం జరుగును.

DR.VELDANDI SRIDHAR
Head, Dept.of Telugu
Govt.Degree College(M),Gajwel

PRINCIPAL
Govt. Degree College (M)
Gajwel, Dist: Siddipet.